అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : జూన్ 4వ తేదీ వరకు ఎన్నికలు కౌంటింగ్ జరిగేంతవరకు గ్రామాలలో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రాయచోటి డిఎస్పి రామచంద్రరావు పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లె పోలీస్ స్టేషన్ ఆవరణంలో గ్రామ స్థాయి నాయకులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన ప్రశాం తంగా ఎన్నికలు ముగిశాయని అలాగే ఎన్నికలు కౌం టింగ్ జరిగేంతవరకు ఎక్కడే గాని గొడవలు జరగకుం డా ప్రశాంతంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. గ్రామాలలో మద్యం సేవించి ఎన్నికల ఫలితాల గురించి అల్లర్లు చేసిన గొడవలు పడ్డ వెంటనే అరెస్టు చేసి కేసు నమోదు చేస్తామన్నార. ఎన్నికల కౌంటింగ్ ముగిసే వరకు ప్రశాంతత పాటించాలని

-4లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 24, మే 2024 | 8 పేజీలు

కౌంటింగ్ నిర్వహణకు...

పటిష్ట ఏర్పాట్లు

- ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు అన్ని ఏర్పాట్లతో కౌంటింగ్‌కు సన్నద్ధం

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సార్వత్రిక ఎన్నికల కు సంబంధించి జిల్లా కేంద్రంలోని కౌంటిం గ్ కేంద్రం లో ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లతో సం సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి వివ రించారు. గురు వారం విజయవాడలోని సచివాలయం నుండి సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు భద్రతా చర్యలు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్ తోపాటు డిఆర్వో సత్యనారాయణ రావు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్లో ముందుగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ... చిన్న చిన్న సంఘటనలు మినహా అందరి సమిష్టి కృషి, భాగస్వామ్యంతో ఈనెల 13న రాష్ట్రంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని, అదే స్ఫూర్తితో జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి ప్రణాళిక మేరకు పటిష్టమైన ఏర్పాట్లు చేసుకొని కౌంటింగ్ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాలను ప్రకటించేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. కౌంటింగ్ సందర్భంగా ముందస్తుగా పటిష్టమైన భద్రత, బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పాత్రికే యులకు ప్రత్యేకంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ... పార్లమెంటు అసెంబ్లీ నియోజకవర్గం అన్నింటికి రాయచోటి నందలి సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో సీసీ కెమెరాల నిఘాలో కౌంటింగ్ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందన్నారు. పార్లమెంటు మరియు ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కు

-2లో

కౌంటింగ్‌కు సర్వం సిద్ధం..!

కలెక్టర్ వి.విజయరామరాజు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు జిల్లా కౌంటింగ్ కౌంటింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేసామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి విజయ రామరాజు పేర్కొన్నారు. గురువా రం రాష్ట్ర సచివాలయం నుండి సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, భద్రతా చర్యలు తదితర అంశాలపై.. రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా.. అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి విజయరామరాజు తోపాటు.. జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్, ఏఎస్పీ సుధాకర్ లు హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా.. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ చెదురుమదురు సంఘటనలు మినహా అందరి సమిష్టి కృషితో ఈ నెల 13 న రాష్ట్రంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో వచ్చే నెల 4 న జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేసుకుని విజయవంతంగా నిర్వహించాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను ఆయన కోరారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఖచ్చితమైన ఫలితాలను త్వరితగిన ప్రకటించేలా అన్ని ముందస్తు ఏర్పాట్లు ప్రణాళికా బద్ధంగా చేసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను ముందుగానే చేసుకోవాలన్నా రు. ఓట్ల లెక్కింపులో ఎటు వంటి వివాదాలకు తావులేకుండా సంబందిత వివరాలను అంటే ఏ రోజు న, ఎన్నిక గంటలకు, ఎన్ని టేబుళ్లపై ఓట్ల లెక్కింపు నిర్వహిం చడం జరుగుతున్నది అనే వివరాలను వ్రాతపూర్వ కంగా సంబందిత అభ్యర్థులకు, ఎన్నికల ఏజంట్లకు ముందుగానే తెలియజేయలన్నారు. పాత్రికే యులకు ప్రత్యేకంగా మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాల న్నారు. గుర్తింపు కార్డులు లేని వ్యక్తులను, అనధికార వ్యక్తులను, ఇతరుల వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంగణాల్లోకి అనుమతికుంచ కుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు

-3లో

రీ-సర్వేతో కొత్త కష్టాలు

1బీ, అడంగళ్ పత్రాల్లో డిజిటల్ సంతకాలు లేక ఇబ్బంది

కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు- రుణాల కోసం రైతుల ఎదురుచూపు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : భూ రికార్డుల వర్గీకరణ పేరుతో ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వే రైతులకు కొత్త కష్టాలు తెచ్చిపెట్టింది. ఈ ప్రక్రియలో లోపాలతో ఇప్పటికే పలువురు రైతులు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. సర్వే నిర్వహిస్తున్న గ్రామాల్లో రైతులకు తాహసీల్దార్ డిజిటల్ సంతకంతో కూడిన 1బీ, అడంగళ్ కాపీలు రాకపోవడంతో రుణాలు మంజూరుకాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రీ-సర్వే ప్రక్రియ పూర్తికాని గ్రామాల పరిధిలోని భూములకు 1బీ, అడంగళ్ పత్రాలు రావడం లేదు. దీంతో ఆయా గ్రామాల రైతుల్లో కొత్త రుణాల కోసం దరఖాస్తులు చేసిన వారు, రుణాలు రీషెడ్యూల్ చేసుకుందామనుకున్న వారికి నిరాశే ఎదురైంది. ఈ పరిస్థితుల్లో పంట పెట్టుబడుల నిమిత్తం అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సి వస్తోందని పలువురు రైతులు వాపోతున్నారు. గ్రామాల్లో రీ -సర్వే పూర్తి చేసి రైతులకు భూ హక్కు పత్రాలు పంపిణీ చేశారు. కొన్ని చోట్ల తప్పులు దొర్లడంతో వాటిని సరి చేసేందుకు చర్యలు తీసుకున్నారు. సహకార సంఘాలు, బ్యాంకుల్లో రైతులు రుణాలు పొందాలంటే తాహసీల్దార్ డిజిటల్ సంతకాలతో కూడిన 1బీ, అడంగళ్ పత్రాలు తప్పనిసరి. సహకార సంఘాలు, బ్యాంకుల్లో ఈ పత్రాలు లేనిదే రైతులకు రుణాలు మంజూరు

-2లో

27 నుంచి బోలేవార్డులో విధి విధానాలు అమలు: కమిషనర్ రమణారెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో సుందరీకరణలో భాగంగా నూతనంగా నిర్మించిన బోలేవార్డులో ఈ నెల 27 నుంచి విధి విధానాలను అమలు చేయనున్నట్లు కమిషనరు రమణారెడ్డి తెలిపారు. ఈ అంశంపై ఆయన గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని ఆయన చాంబరులో పలువురు అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 వ తేదీ నుంచి పట్టణ పరిధిలోని స్థానిక పూలంగళ్ల నుంచి ప్రధాన రహదారిలో వైఎస్సార్ జంక్షన్ వరకు ఒకే మార్గం ఉంటుందన్నారు. సెంట్రల్ బోలేవార్డు మీదుగా పూలంగళ్ల వరకు ఎలాంటి వాహనాలను అనుమతించమన్నారు. ఫుట్‌పాత్‌పై ఉన్న తాత్కాలిక ఆక్రమణలను ముందుకు వచ్చిన షెల్లు యజమానులే తొలగించుకోవాల్సి ఉందన్నారు. నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. వ్యాపారులు ఏదేని వాణిజ్య సరుకును రవాణా వాహనాల నుంచి రాత్రి 10గంటల నుంచి ఉదయం 6గంటల లోపు అన్‌లోడు చేసుకోవాలన్నారు. ఆక్రమణ తొలగింపు, వాహనాల పార్కింగ్ క్రమబద్ధీకరణ కోసం సచివాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది కలిపి బృందాలను ఏర్పాటు చేస్తామన్నారు. తాము నూతనంగా అమలు చేయనున్న విధి విధానాలకు ప్రజలు సహకరించి పట్టణ అభివృద్ధికి తోడ్పాలు అందించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్‌టిసి మేనేజరు, ట్రాఫిక్ సిఐ తదితరులు పాల్గొన్నారు.

బెట్టింగ్ జోలికి వెళ్లొద్దు

విశాలాంధ్ర-పులివెందుల: ఎన్నికల నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీల ఫలితాలపై ఏ ఒక్కరూ కూడా బెట్టింగ్‌ల జోలికి వెళ్లొద్దని డిస్ట్రిక్ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిశోర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన సార్వత్రిక ఎన్నికలు ముగిశాయని, జూన్ 4వ తేదీన ఫలితాలు కూడా వెలువడనున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా బెట్టింగ్ భూతం చాలా దుమారం లేపుతుందన్నారు. మన సంపాదన ను ఆస్తులను బెట్టింగ్ పెట్టి జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఏ పార్టీకి అభిమానం ఉంటే ఆ పార్టీకి ఓటు వేసుకోవచ్చు అని కానీ బెట్టింగ్ మాత్రం వెళ్లవద్దని ఇదే తన అభిప్రాయమన్నారు. దీని వల్ల జీవితాలు సర్వ నాశనం అవుతాయి అలాగే ఒక్కొక్కసారి ఆస్తులను పోగొట్టుకొని ఇంటి పెద్ద దిక్కులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు బోలెడన్ని ఉన్నాయని దయవుంచి బెట్టింగ్ కట్టుకోరాదని మీ జీవితాలు ఆనందంగా ఉండే విధంగా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. అలాగే బెట్టింగ్ కట్టే వారిపై పోలీస్ శాఖ వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని పైడిపల్లి కిషోర్ విజ్ఞప్తి చేశారు.

సార్వత్రిక ఎన్నికల్లో నిర్ణయాత్మకశక్తిగా కాంగ్రెస్

విశాలాంధ్ర-వేంపల్లె: సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతుందని ఆ మేరకు అద్భుత ఫలితాలు సాధిస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సింగం రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ తమకు తెలిసిన సమాచారం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ వైపు ఓటర్లు మొగ్గుచూపారన్నారు. గెలుపు తమదంటే తమదేనని వైసీపీ, టీడీపీ (కూటమి) చెప్పుకుంటాయని, జూన్ 4వ తేదీన వెలువడే ఫలితాలు ఆయా పార్టీ నాయకులు ఆశలు అవిరవ య్యే అవకాశం ఉందని, ఫలితాలు తారుమారయ్యే అవకాశం కూడా ఉందని కొంత మంది సామాజిక విశ్లేషకులు అంచనా వేస్తున్నట్లు రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏపీ పీసీసీ చీఫ్‌గా వైఎస్ షర్మిలమ్మ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో ఎంతో మార్పు వచ్చిందన్నారు. ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి సంపూర్ణ మెజారిటీ వచ్చే అవకాశాలు కనిపించలేదన్నారు. ఉమ్మడి కడప జిల్లాలో కూడా రాజకీయాల్లో పెనుమార్పులు చోటు చేసుకున్నాయ న్నారు. ఈ పరిణామ క్రమంలో కడప లోక్‌సభ అభ్యర్థిగా షర్మిలారెడ్డి విజయం ఖాయమైనట్లుగా ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఎన్నికల ఓటింగ్ సరళిని బట్టి చూస్తే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కింగ్‌మేకర్‌గా ఎదుగుతుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

వయోజన బి.సి.జి.టీకాతో టి.బి.వ్యాధికి చెక్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: క్షయ(టి.బి) వ్యాధి లేని భారతదేశం యొక్క లక్ష్య సాధన కొరకే వయోజన బి.సి.జి.టీకాలు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టినదని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి (డి.పి.ఎం.ఓ) డాక్టర్ రియాజ్బేగ్ అన్నారు. గురువారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని యూ.పి.హెచ్.సి. వాల్మీకి స్ట్రీట్ పరిధిలోని రెడ్డి వారి పల్లి,ఈడిగ పల్లి లలో నిర్వహిస్తున్న వయోజన బి.సి.జి.టీకా సెషన్ ను డాక్టర్ రియాజ్బేగ్ ,డి.ఎన్.ఎమ్.ఓ.డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి తో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.చెక్ లిస్ట్ ప్రకారం తనిఖీ చేశారు. అనంతరం హాజరైన ప్రజల కు డాక్టర్ రియాజ్బేగ్ ఆధ్వర్యంలో వయోజన బి.సి. జీ.టీకా పై అవగాహన కల్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో టీబి రాకుండా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వయోజన బిసిజి టీకా కార్యక్రమా న్ని రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 16న ప్రారంభించి అర్హులైన లబ్ధిదారులకు బి.సి.జి.టీకాలు ఇచ్చారు. టీ బి మరణాల తీవ్రతను నివారించడంలో బీసీజీ టీకా చాలా సురక్షితమైనదని, క్షయకు వ్యతిరేకంగా రోగనిరోధక శక్తిని మరింత పెంచడానికి మరియు పెద్దలలో టీబీ నుండి రక్షణ ఇవ్వడానికి ఈ కార్యక్రమం ఎంతో ప్రయోజన కారి అని ఎవరు ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా వేసుకోవచ్చునని,60 సంవత్సరాలు పై బడ్డ వయస్సులు, పొగబీల్చువారు,మధుమేహ వ్యాధిగ్రస్తు లు, టి బి జబ్బుతో కోలుకున్న వారు,వారి కుటుంబ సభ్యులకు, వీరు టీకా కు అర్హులని,మీ రోజువారీ పనికి ఆటంకం,అసౌకర్యం గాని వుండదని, ప్రభుత్వం అన్ని సాధారణ వైద్య సేవల్లో, ఆరోగ్య సంరక్షణకు చాలా మంచి కార్యక్రమమని మరియు ఈనెల 23 వ తేదీ గురువారం మన రాయచోటి అర్బన్ పరిధిలోని రెడ్డివారి పల్లి ,ఈడిగ పల్లిలోని ఆరోగ్య కేంద్రం లోవయోజన బి.సి.జి. టీకాలు వేయడం జరుగుతున్నదని తెలిపారు.కావున లబ్ధిదా రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వాల్మీకి స్ట్రీట్ వైద్యులు ,ఆరోగ్య సిబ్బంది,, ఆశ కార్యకర్త ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు సకాలంలో చెల్లించకుండా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆరోగ్యశ్రీ అమలుతో పేదల పెన్నిధిగ ఉండవలసిన ప్రభుత్వం ఇవాల పేదల పట్ల భస్మాసుర హస్తంలా తయారవ దం సిగ్గుచేటు. లక్షల కోట్లు ప్రజాసంక్షేమానికి వెచ్చించాం అని చిందులు వేసిన ఈ వైకాపా పార్టీ మరి 1500 కోట్లు పేద ప్రజల ప్రాణాలకు సంభంధించిన పెండింగ్ బిల్లులను ఎందుకు చెల్లించలేక పోతుంది ? పేద ప్రజల ప్రాణాలంటే అంత చులకన భావమా ? పేద వారి ప్రాణాలు ప్రాణాలు కాదా ? . అటు ప్రభుత్వ అసుపత్రులలో సరైన సదుపాయాలు కల్పించక ఇటు ప్రైవేటు ఆసుపత్రుల కు బిల్లులు చెల్లించక పోతే పేద ప్రజలు ఎకడెళ్ళాలి ? రోజు తెలుగు దేశం పార్టి రెండు చేతులు జోడించి సవినయంగా ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులకు సేవలను ఆపవద్దు అని వేడుకుం తోంది. ఈ జగమొండి ప్రభుత్వానికి జూన్ 4న నూకలు చెల్లుతాయి, వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే కావున సకాలంలో బిల్లులు చెల్లింపజేస్తాం. పేదప్రజలకు వైద్యసేవలు అందించడంలో విఘాతం కల్గకుండా ఈ కొన్ని రోజులు సంయమనంతో వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిసెంట్ జిలాని, నంద్యాల గోపాల్, చంద్రమౌళి, శ్రీనివాస రాజు, శంకర్ రెడ్డి, ఇలియాజ్, అస్మతబస్సుమ్, అఫ్రోజ్, మొహిద్దీన్ , మహబూబ్ ఖాన్ తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

..పటిష్ట ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి) కౌంటింగ్ కేంద్రంలో 14 టేబుల్ లను ఏర్పాటు చేశామని, ఈవీఎం స్ట్రాంగ్ రూముల నుంచి కౌంటింగ్ కేంద్రానికి ఈవీఎంలను తీసుకొచ్చే దారిలో సీసీ కెమెరాలు మరియు బ్యారికేడింగ్, కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశించేందుకు ఏజెంట్లు అధికారులకు విడిగా బ్యారికేడింగ్ ఏర్పాటు చేశామని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మేరకు కౌంటింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని కౌంటింగ్ కేంద్రం లో మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామని, కౌంటింగ్ కేంద్రాలు స్ట్రాంగ్ రూముల వద్ద ప్రత్యేక భద్రత బలగాలను ఏర్పాటు చేశామన్నారు. మీడియా కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పార్లమెంట్ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ మరియు ఈవీఎంల లో పోలైన ఓట్ల కౌంటింగ్ కొరకు అదనంగా ఏఆర్ఓ లను, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వ్ లను నియమించడం జరిగిందన్నారు. కౌంటింగ్ నిమిత్తం నియమించిన సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా సాఫీగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాల ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు కలెక్టరు జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రీసర్వేతో కొత్త కష్టాలు

(మొదటి పేజీ తరువాయి) చేయరు. సహకార సంఘాల పరిధిలో ఇలాంటి పరిస్థితి ఉండడంతో రుణాలు పొందలేక పోతున్నా మని అన్నదాతలు వాపోతున్నారు.

ఎల్‌పి నెంబర్‌తో సమస్య: గ్రామాల్లో సాధారణంగా ఒక సర్వే నెంబరులో ముగ్గురు, నలుగురు అంతకంటే ఎక్కువ మందికి భూములు ఉంటాయి. రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో పాత సర్వే నెంబరు స్థానంలో ఎల్‌పి నెంబరు తీసుకొచ్చారు. అసలు సమస్య ఇక్కడే మొదలైందని పలువురు సహకార సంఘాల అధికారులు చెబుతున్నారు. ఉదాహరణకి ఏదైనా గ్రామంలో ఒక సర్వే నెంబరులో నలు గురు రైతులకు ఎకరం చొప్పున నాలుగు ఎక రాల భూమి ఉందనుకుందాం వారిలో ఒకరు ఆ సర్వే నెంబరు (ఎల్‌పి)తో ఒక బ్యాం కులో రుణం తీసుకున్నారు. మిగిలిన ముగ్గు రు రైతులు రుణం పొందలేని పరిస్థితి. మరొక బ్యాంకుకు వెళ్లిన సదరు ఎల్‌పి నెంబరుతో రుణం తీసుకున్నారని సిబ్బంది చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్య ఉందని అధికారు లు అంటున్నారు. సాంకేతిక సమస్యతో 1బీ, అడంగళ్ పత్రాలపై తాహసీ ల్దార్ల డిజిటల్ సంతకాలు లేకపోవడంతో బ్యాంకులు రుణాలు మంజూరు చేయడం లేదు.

అప్పస్వామి ఆలయంలో భాగవత పఠనం

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం మండలం గురిజాలలో వెలసిన శ్రీ అవధూత అప్పస్వామి ఆలయంలో అలాగే కొల్లాపురి లక్ష్మీదేవి ఆలయంలో గురువారం భాగవత పఠనం నిర్వహించారు. మొలకల పౌర్ణమి వేడుకలను పురస్కరించుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమ్మ వారికి పంచామృత అభిషేకం, పూజలు ,పారాయణం, భగవత్ గీత భాగవత పఠనం గావించారు. కార్యక్రమంలో ఆదిశంకరాచార్యా సమాజం అధ్యక్షులు అలవపాటి నారాయణ రెడ్డి, జయచంద్రారెడ్డి పేరం పెద్ద నాగిరెడ్డి, మల్లేశ్వర రెడ్డి, ఆలయ కమిటీ ప్రెసిడెంట్ అన్నవరం విజయ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అన్నమయ్య జయంతి

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం వాగ్గేయకారుడు తాళ్లపాలక అన్నమాచార్య 616 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పీసీసీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య గొప్ప సంఘ సంస్కర్త,భక్తాగ్రేసరుడు.బహుముఖ ప్రజ్ఞాశాలి. పదకవితా పితామహుడు. తెలుగు లో తొలి వాగ్గేయకారుడుగా పేరుగాంచా రన్నారు. మొండైన బ్రాహ్మణుడు మెట్టు భూమి యొకటే – చండాలుడుండేటి సరి భూమి యొక్క టే అని సామ్యవాద సిద్ధాంతాన్ని600 సంవత్సరాల క్రితమే ప్రవచించిన సంస్కర్త అని, అలాగే కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి మీద 32 వేల సంకీర్తనలను రచించి గానం చేసిన భక్తాగ్రేసరుడు,వాగ్గేయకారుడు అన్నారు. ఆయన పేరు మీద అన్నమయ్య జిల్లాను ఏర్పాటు చేయడం ముదావహమని కొనియాడారు. కార్యక్రమంలో అమర్, ఉత్తన్న, బద్రి, రామకృష్ణ, వినయ్ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో డ్రాయింగ్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక శాఖ గ్రంథాలయంలో గురువారం జరిగిన వేసవి శిక్షణ శిబిరంలో 18 మంది విద్యార్థులు పాల్గొని డ్రాయింగ్ వేశారు. విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయ సందర్శనకు ఉత్సాహం చూపుతుండడం గమనార్హం. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు ఉమాదేవి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



4వేల క్వింటాళ్ల వేరుశనగ విత్తనకాయలు మంజూరు

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలానికి 4వేల క్వింటాళ్ల వేరుశనగ విత్తనకాయలు మంజూరైనట్లు ఏఓ రమేష్ తెలిపారు. ఖరీఫ్‌లో సాగిచేసే వేరుశనగ పంట విషయమై ఆయన గురువారం ఇప్పట్ల, పెద్దకుడాల గ్రామాల సచివాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ విత్తనకాయలు అవసమున్న రైతులు ఆయా గ్రామాల పరిధిలోని ఆర్‌బికెలలో నమోదు చేసుకోవాలన్నారు. 40శాతం రాయితీపై కె6 రకం కంపెనీ విత్తనకాయలను పంపిణీ చేస్తామన్నారు. ఒక్కో రైతుకు కనిష్టంగా 30కిలోలు గరిష్టంగా 90కిలోలు చొప్పున అందజేస్తామన్నారు. పూర్తి ధర రూ.9500లు అని రాయితీపై రైతు రూ.6700లు చెల్లించాల్సి ఉందన్నారు. రైతు అవసరాలను బట్టి విత్తనకాయల పంపిణీ ఉంటుందని ఆయన తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా మొలకల పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం మొలకల పౌర్ణమి వేడుకలు ఉల్లాసంగా.. ఉత్సాహంగా జరిగాయి. ప్రతి ఏటా ఉగాది పండుగ అనంతరం వచ్చే పౌర్ణమి మొలకల పౌర్ణమిగా భావిస్తారు. ఈ వేడుకలకు మహిళలు అత్యధిక ప్రాధాన్యతనిస్తారు. పౌర్ణమికి నెలరోజుల ముందు సేకరించిన నవధాన్యాలను కుంపట్లో నారుపోస్తారు. పౌర్ణమి రోజున వాటిని ఆలయాల వద్ద నోమునోస్తారు. ఏ మొక్క ఏపుగా పెరుగుతుందో ఆ ఏడాది ఆ పంట బాగా పండుతుందని రైతుల నమ్మకం. పూర్వపు కాలం నుంచి వస్తున్న ఈ మొలకల పౌర్ణమి వేడుకలు నేటికి గ్రామీణ ప్రాంతాలల్లో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఆయా ప్రాంతాలల్లో ఈ వేడుకలను పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏడాది పొడవునా పంటలు బాగా పండాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవుళ్లను వేడుకున్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక టూ టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద పౌర్ణమి సందర్భంగా చల్లా మహేష్ యాదవ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని వారి కోసం ఈ అన్నదానం నిర్వహిస్తున్నామని, తాము ప్రతి శనివారంతో పాటు పౌర్ణమి రోజున పేద ప్రజలు, వృద్ధులు, యాచకుల కోసం ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, సీతంపల్లి రమణ, నల్లం రవిశంకర్, ప్రసాద్, యేసునాథ రెడ్డి, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

రూ.50లక్షలతో ల్యాబ్ టెక్నికల్ నూతన భవన నిర్మాణం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అదనపుగా ల్యాబ్ టెక్నికల్ పరీక్ష కేంద్ర భవన నిర్మాణానికి నాడు నేడు ద్వారా బ్లాక్ పబ్లిక్ అనుబంధ డిఏఫయు 14వ ఆర్థిక ఫైనాన్స్ నిధులతో 50లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నూతన భవనాన్ని పనులు వేగవంతంగా జరుగుతు న్నాయి. మండల కేంద్ర ప్రజలకు అందుబాటులోనే అన్ని వైద్య పరీక్షలు కొరకు ల్యాబ్ టెక్నికల్‌గా ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి కొత్త నూతన భవనం ఏర్పాట్లను చేస్తుంది. అందులో భాగంగానే 14వ ఆర్థిక సంవత్స రం సంధ ర్భంగా బ్లాక్ పబ్లిక్ యూనిట్ అనుబంధం డిఏఫయు ఫైనాన్స్ నిధులతో ల్యాబ్ టెక్నికల్ రూములనుయ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఈ ప్రాంత ప్రజలు వైద్య పరీక్షలు పరికరాలను ఉంచేందుకు ప్రతి వైద్య పరీక్ష ల్యాబ్ టెక్నికల్ రూములను ఏర్పాటుచేసి ప్రత్యేకంగా అధికారులను అందు బాటులో ఉంచి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు చేసేందుకే నాడు నేడు ద్వారా పనులను చేపట్టడం జరిగిందని, గతంలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి ప్రతి హాస్పిటల్ అభివృద్ధి చెంది గ్రామ ప్రజ లకు మెరుగైన వైద్య సేవలు చేసేందుకే భవన నిర్మాణాలను కొరకు కోట్ల రూపాయలు ఖర్చు చేసి పనులు చేపట్టడం జరిగిం దని అందులోభాగం గానే మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు మేరకు నూతనంగా ల్యాబ్ టెక్నికల్ భవనానిని 50లక్షలు కేటాయించి నూతన భవనాన్ని పనులు చేపట్టడం జరుగుతుందని ఈ పనులను వేగవంతంగా జరుగుతున్నాయని త్వరలో భవనం పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు అన్ని వైద్య పరీక్షలు ల్యాబ్ టెక్నికల్‌గా భవనాన్ని నిర్మాణం చేయ డం జరుగుతుంది. ఈ ప్రాంత ప్రజాప్రతి నిధులు చొరవ కృషితోనే ఈ భవనాన్ని ఈ బ్రహ్మం గారి మఠం మండల కేంద్రానికి మంజూరైనట్లు తెలిసింది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మహిళ వైద్య అధికారిని నియమించాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరో వైద్య అధికారిని నియ మిం చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. నిత్యం బ్రహ్మంగారి మఠం మండలా నికి భక్తులతో పాటు స్థానిక ప్రజలు వైద్యం కోసం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిత్యం వస్తారని, ఒక్క వైద్యాధికారి ఆఫీసు పనులపైన 108, 104 క్యాంపుపై గ్రామీణ ప్రాంతాలకు వైద్యాధికారి వెలితే హాస్పిటల్‌లో ఓపి చూసేందుకు మరో మహిళా వైద్యాధికారిని నియమించాలని, గతంలో కూడ మహిళా డాక్టర్ ఉండటంతో ఓపి కూడ మరింత పెరిగి 300కు పూగా ఓపి వచ్చేదని వైద్యాధికారి తమ ప్రభుత్వం ప్రజలకు వెల్లి ప్రజా వైద్య సేవలు అందించేందుకు జిల్లా అధికారి ఆదేశాల మేరకు ప్రజా వైద్య సేవలను అందించేందుకు గ్రామీణ ప్రాంతాలకు వెల్లడం జరుగుతుందని, ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి లేకపోవడం కొంత మంది ప్రజలు వెనక్కి తిరిగి వెళుతున్నారని మరో మహిళా వైద్యాధి కారిణి నియ మిం చాలని జిల్లా అధికారులు దృష్టి పెట్టి ఈ ప్రాంతం ప్రజల కొరకు వైద్యాధి కారిని నియమిం చేందు కు లిస్టు పెట్టాలన్నారు. అధికంగా మండలంలో ప్రజలు నిరుపేదలు ఉన్నారని వైద్యం కోసం దూర ప్రాంతాల్లో వెల్లేందుకు వీలుకాకపోవడం ప్రభుత్వానికి కేంద్రంలో వైద్య సేవలను చేపించుకు నేందుకు ప్రజలు ఆరోగ్య కేంద్రానికి రావడం జరుగుతుందని ఒక్క అధికారి ఉండటంతో ఓపీ కూడ అంతంత మాత్రమే జరుగుతుందని మరో వైద్య అధికారిణి నియమిస్తే ఓపి గతంలో మూడు, నాలుగు వందలు పెరిగేందుకు అవకాశం ఉందని ప్రజలు కోరుతున్నారు.

కౌంటింగ్‌కు ఏర్పాట్లు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి) చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధి కారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సాధారణ ఎన్నిక లు - 2024లో భాగంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహ ణకు అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లను పక్కాగా చేపడుతున్నామన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలన్నింటికీ కౌంటింగ్ ను కడప రిమ్స్ సమీపంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో మొత్తం 112 సీసీ కెమెరాల నిఘాలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. పార్లమెంటు, ప్రతి అసెంబ్లీ సెగ్మెంటులకు 14 చొప్పున ఈవిఎం టేబుళ్లను అలాగే పోస్టల్ బ్యాలెట్ కు కూడా 14 టేబుళ్లను ఏర్పాటు చేయడమైనదన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామని, ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కౌంటింగ్ కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేపడు తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల వద్ద ప్రత్యేక భద్రతా బలగాలను ఏర్పాటు చేశామని, అన్ని కౌంటింగ్ హాళ్లల్లో, స్ట్రాంగ్ రూముల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్, ఈవిఎం పోలింగ్ కౌంటింగ్ కోసం అడిషనల్ ఏఆర్ఓలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లను నియమిం చడం జరిగిందని, కౌంటింగ్ అధికారులకు మొదటి ర్యాండమైజేషన్ ఈనెల 25న నిర్వహించనున్నామని, వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, శాంతి యుతంగా, విజయవంతంగా నిర్వహించేందు కు అన్ని విధాల సన్నద్ధంగా ఉంటూ పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లాలోని అన్ని నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీసీ సంక్షేమ సంఘం 10వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక నందిని క్లాత్ మార్కెట్‌లోని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో 10వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల జనాభా ప్రాతిపదికన రాజ్యాంగ పదవులు పొందుతేనే బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. బీసీల సంక్షేమం కోసం అందరం కలిసి ఏకమై పోరాటం చేయాలని అన్నారు. రాష్ట్రంలో బీసీల సంక్షేమం కోసం సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం విశేష కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామచంద్ర రాజు, కోశాధికారి బలపనూరు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు నల్లం రవిశంకర్, సభ్యులు ప్రసాద్ మరియు బీసీ నాయకులు వెంకటరమణ రాజు పాల్గొన్నారు.

గ్రంధాలయాలతో విద్యార్థులకు ఎంతో విజ్ఞానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గ్రంధాలయాల వలన విద్యార్థులకు ఎంతో విజ్ఞానం సంపాదించుకోవచ్చు అని గ్రంధాలయ రికార్డ్ అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్ తెలిపారు. పౌర గ్రంధాలయ శాఖ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు బాలబాలికల గ్రంధాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్యాంప్‌లో 23మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వైమానిక దళ రిటైర్డ్ అసిస్టెంట్ ఇంజనీర్ యం.వెంకటకొండయ్య హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన సముద్రాలని, గ్రంధాల యాల వలన విద్యార్థులకు జ్ఞానం వస్తుందన్నారు. గ్రంధాలయాలు విద్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం విద్యార్థుల చేత దేశభక్తిగీతాలను పాడించారు.

పాస్ పోర్టు పోయినది.

గీసులకుంట వడుగురు విజయలక్ష్మీ, భర్త బాలిరెడ్డి లేకిరెడ్డి, నివాసం: ఇంటి నెంబరు: 4/110, 4వ అంతస్తు, నాగరాజుపేట, కడప సిటీ, వైఎస్ఆర్ జిల్లా. నాయొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు తేది: 18.05.2024న ఇల్లు మారుతున్న సమయంలో ఎక్కడో పోయినది. నా పాస్ పోర్టు నెంబరు. L5402745. ఈ పాస్‌పోర్టు ఎవ్వరికైనా దొరికినయడల పై అడ్రసుకు గానీ క్రింది ఫోన్ నంబరుకు గానీ తెలుపవగలరు. తెలిపినవారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఫోన్ నెం: 9110571080

మూఢనమ్మకాలపై అవగాహన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ 9వ రోజున ఉదయం పిల్లలకు లైబ్రేరియన్ జేమ్స్ కథలు చెప్పడం, చదివించడం జరిగినది. తర్వాత జనవిజ్ఞాన వేదిక నాయకులు సమీర్ భాష పిల్లలకు మ్యాజిక్ చేయడంలో మెళకువలు నేర్పించారు. మూఢ నమ్మకాల వల్ల సమాజం పైన ఏవిధంగా ప్రభావం ఉంటుందనేది పాటల ద్వారా వివరించడం జరిగినది. ఈ సమ్మర్ క్యాంప్కు వివిధ పాఠశాలల విద్యార్థులు 55మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ నాదెండ్ల బాబ్జీ, లైబ్రేరియన్ సుబ్రమణ్యం, రికార్డ్ అసిస్టెంట్, సుబ్బమ్మ రమణ తదితరులు పాల్గొన్నారు.

చుట్టుక వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి

విశాలాంధ్ర-రామాపురం : గొర్రెలకు మేకల కు చిటికె వ్యాధి సోకుండా నివారించడం కోసం టీకాలు తప్పని సరిగా వేయించారని అన్నమయ్య జిల్లా పశువర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పీలే తెలిపారు. మండలంలో గోం గుడిపల్లి నీలకంఠరావుపేట. బి. రాచపల్లి గ్రామాలలో గురువారం జరుగుతున్న వ్యాక్సిన్ ప్రోగ్రాంలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 53 వేల గొర్రెలు మేకలు ఉన్నాయని మొదటి విడతగా 20వేల గొర్రెలకు వ్యాక్సిన్ వచ్చిందని వివరించారు. వీటికి చిటికె వ్యాధి సోకుండా ఉండడానికి మొదటి విడతగా గతంలో చిటిక వ్యాధి వ్యాపించిన గ్రామాలలో వ్యాక్సిన్ ప్రోగ్రాం ప్రారంభించినట్లు తెలిపారు. తదుపరి రెండవ విడతలో మిగిలిన గ్రామాలలోని గొర్రెలకు టీకాలు వేయడం జరుగుతుంది అన్నారు. గొర్రెల పెంపకం దారులు తప్పక టీకాలు వేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ మాల కొండయ్య. మండల పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్. పశుసంవర్ధక శాఖ సహాయకులు రేవతి. రాజకుమారి. మహేష్. తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆంజనేయస్వామి తిరునాల

విశాలాంధ్ర – సుండుపల్లి : మండల గుండ్లపల్లి పంచాయతీ కేతిరెడ్డి గారిపల్లె సమీపంలో వెలిసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి రుణాల మహోత్సవం రెండు రోజులుగా పూజలు అందుకుని బుధవారం రాత్రి అంగ రంగ వైభవంగా రంగు రంగుల విద్యుత్ దీపాలం కరణతో అత్యంత వైభవంగా మండల కేంద్రంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై హక్కులు ఉన్న భక్తులు చాందిని బండ్లను కట్టి మొక్కులు తీర్చుకున్నారు. సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి హోమాలు ఆకు పూజ నిర్వాహకులు చేపట్టారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు: డీఎస్పీ

విశాలాంధ్ర-రామాపురం : జూన్ 4న జరిగే ఎన్నికల కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగే అందుకు అందరూ సహకరించాలని అన్నమయ్య జిల్లా డీఎస్పీ. పి రామచంద్రరావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో గురువారం మండలానికి సంబంధించిన పలువురు నాయకులతో. ప్రజలతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా గ్రామాలలో అనుమానం వచ్చిన ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించామని అన్నారు. ఎన్నికల ఫలితాలు రోజున గ్రామాల్లో గలాటా లాంటివి చేసుకోవడం మంచిది కాదని ఆయన అన్నారు. ర్యాలీలు. సభలు. సమావేశాలు సంబరాలు. బాణాసంచా కాల్చడం వంటివి చేయకూడదని. జూన్ 6 తేదీ వరకు ఎన్నికల కోడ్ ఉంటుందని ప్రతి ఒక్కరూ దీన్ని దృష్టిలో పెట్టుకోవాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ 4వ తేదీన ప్రజలు కౌంటింగ్ కేంద్రం వద్ద ఉండకుండా ఇంటి వద్దనే ప్రశాంతంగా టీవీలలో చూసుకోవచ్చునని ఆయన అన్నారు.ఎన్నికల ఫలితాలు రోజున 144 సెక్షన్ అమూల్లో ఉంటుందని నలుగురు మించి ఒకచోట ఉండకూడదని ఆయన అన్నారు. ఎలాంటి ఘర్షణలు చేసిన మీ పిల్లల భవిష్యత్తు నాశనమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి సిఐ గంగనాథ్ బాబు. ఎస్సై వి.ఎల్. ప్రసాద్ రెడ్డి. ఏఎస్ ఐ శ్రీనివాస్ శర్మ. ఎస్పి కానిస్టేబుల్ రమేష్. పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవోపేతంగా శ్రీలక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం

విశాలాంధ్ర-సిద్దవటం : మండల శివారులోని జేఎంజే కళాశాలకు ఎదురుగా వెలసిన శ్రీ పెంచల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణం గురువారం భక్తుల కోలాహలం నడుమ వైభవోపేతంగా జరిగింది. దొడ్డపనేని చంద్రశేఖర్ నాయుడు, వీరి ధర్మపత్ని భారతి, వీరి కుమారుడు, కుమార్తె అయిన దొడ్డపనేని రాజానాయుడు, దొడ్డపనేని రాణిరుచిత, కుటుంబ సభ్యులు స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని జరిపించారు. ఉదయం లక్ష్మీనరసింహా స్వామి మూల విరాటు సుదర్శన హోమం వంటి పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులు లక్ష్మీదేవి, చెంచులక్ష్మీల సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి విగ్రహాలను ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం ఉత్సవ మూర్తులను వేద పండితులు నైషదం ప్రతాప్ శర్మ, నైషదం నరేష్ శర్మలు. స్వామి వారికి సాంప్రదాయ పద్ధతిలో పట్టువస్త్రాలతో అలంకరించి పూలమాలలు వేశారు. తదనంతరం స్వాములవారికి గణపతి పూజ, కంకణాధా రణ, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, ముత్యాల తలంబ్రాలు వంటి కార్యక్రమంతో మంగళ వాయిద్యాల మధ్య వేద మంత్రాలతో స్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. కళ్యాణంకు విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేముల హరిప్రసా ద్, వైస్ చైర్మన్ వేముల గిరిప్రసాద్, రిటైర్డ్ తహసీల్దారు గంగులయ్య, అసిస్టెంటు జనరల్ సెక్రెటరీ నరసింగాళ్ల సునీల్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు పాలెం చిన్న సుబ్బరాయుడు, భక్తులు, పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డికి పలువురు సంతాపం

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని అట్లూరు గ్రామానికి చెందిన మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కీర్తిశేషులు బోవిళ్ళ. రాజగోపాల్ రెడ్డి 77 సంవత్సరాలు పెద్దకర్మ అట్లూరు గ్రామంలో ఆయన స్వగృహంలో ఘనంగా జరిగింది. అట్లూరు మండలంలోని పార్టీలకు అతీతంగా మండలంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులు రాజ గోపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి తమ సంతాపాన్ని తెలియజేసి ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు. రాజగోపాల్ రెడ్డి శ్రేయోభిలాషులు బంధుమిత్రులు భారీ సంఖ్య లో హాజరై ఈ సందర్భంగా ఆయన సుస్మరించుకుంటూ దివంగత మంత్రి బిజి వేముల వీరారెడ్డికి వెన్నంటు ఉండేవారని ఆయన మృతి పార్టీకి తీరనిలోటని నిత్యం పార్టీ పటిష్టతకు కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేసే వారన్నారు. దివంగత మంత్రివీరారెడ్డి మాదిరె వారి కుమార్తె మాజీ శాసనసభ్యులు విజయమ్మ వారి తనయుడు బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యువ నాయకుడు రితీష్ కుమార్ రెడ్డి వెంట వెన్నంటూ ఉండే వారని పార్టీ కోసం కార్యకర్తల కోసం నిరంతరం కృషి చేసే వారని ముఖ్యంగా దివంగత మంత్రి వీరారెడ్డికి రాజకీయ సలహాదారుగా కూడా రాజగోపాల్ రెడ్డి పేరు గడించారని అన్నారు. రాజగోపాల్ రెడ్డి నిరంతరంపార్టీ కార్యకర్తలు ఎదుగుదలకు కృషి చేసే వారని ముఖ్యంగా రాజగోపాల్ రెడ్డి తనయులు తెలుగు యువత అధ్యక్షులు జై కృష్ణారెడ్డి, గోపి కృష్ణారెడ్డి కూడా పార్టీ శ్రేయస్సు కోసం పని చేస్తున్నారన్నారు. అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టి రాత్రికి గొప్ప హరికథ కార్యక్రమంఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోబి. సునీల్ కుమార్ రెడ్డి, ముడమాల ప్రభాకర్ రెడ్డి, చౌటపల్లి రాజారెడ్డి,పోతిరెడ్డి రెడ్డయ్య, పి. మల్లికార్జున్ రెడ్డి, బి. అమర్నాథ్ రెడ్డి, బి. పెద్ద సూరారెడ్డి,బి. చిన్న సూరారెడ్డి,బి. మధుసూదన్ రెడ్డి, బి. చిన్నపరెడ్డి, బి. సుధాకర్ రెడ్డి,బి. అబ్బి రెడ్డి గారి నరసింహారెడ్డి, నర్సారెడ్డి, లక్ష్మీ నర్సారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఋషి కేశవ, కాసల టైలర్ ఐవారయ్య, మున్నెల్లి ప్రభాకర్ రెడ్డి, పరంధామ రెడ్డి, అగ్రహారం నర్సారెడ్డి, నందగోపాల్ రెడ్డి తదితర బంధు మిత్రులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పూర్తిచేయాలి

విశాలాంధ్ర – కమలాపురం : స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలోని సభాభవనం నందునగురువారం నియోజకవర్గ ప్రత్యేక అధికారి జిల్లా అధికారులు ఏదు భూషణరెడ్డి, ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ పెండింగ్ పనులను పూర్తిచేయాలని అన్నారు. ప్రభుత్వ అన్ని శాఖలు సమన్వయంతో ముందుకెళ్లి పెండింగ్ వర్క్ లను పూర్తిచేసే దిశలో కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా సకాలంలో అందాల్సిన ప్రభుత్వ పథకాలకు చెందినటువంటి వాటిని ప్రజలకు అందించాల్సిన బాధ్యత తగిన అధికారులపై ఉందని తెలిపారు. కావున ప్రతి ఒక్క మండల లోని ప్రత్యేక అధికారులు ఆయా పరిధిలోని అన్ని శాఖలతో కలిసి సమావేశమై సత్వరం అన్ని శాఖలకు చెందిన పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిని జ్యోతి తాహసిల్దార్ సుబ్రహ్మ ణ్యం ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-రామాపురం : ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో అర్హులైన రైతులందరికీ వేరుశనగ విత్తనకాయలు పంపిణీ చేయాలని అన్నమయ్య జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు వంగిమల్ల రంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన రైతులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు వేరుశనగవిత్తన కాయలు సాగు చేయడానికి ఆశాజనకంగా ఉన్నారని ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో రైతులు వేరుశనగ సాగుపై మొగ్గు చూపుతున్నారు. అర్హులైన రైతులు అందరికీ మంజూరు చేసి పంపిణీ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

.. కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి) ఆయన సూచించారు. పార్టీలు పరంగా గొడవలు పెంచుకొని ప్రజలను ఇబ్బం దులు పెడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిని వెంటనే అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేస్తామన్నారు. జూన్ 4 వరకు ఎలాంటి అల్లర్లకు పాల్ప దకుండా ప్రశాంతంగా ఎవరు పనులు వారు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ జీవన్ గంగనాద బాబు, ఎస్సై విష్ణువర్ధన్, ప్రజా ప్రతినిధులు, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దవటం పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధి కొరకు వెలుగు పల్లి గ్రామ నివాసి కీర్తిశేషులు దూళ్ల వెంకట సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు దూళ్ళ వెంకట శివప్రసాద్ రెడ్డి (ఉపాధ్యాయుడు) ఆలయ ధర్మకర్త అతికారి సుబ్బరాయుడుకు రూ.10 వేల రూపాయలు అందించారు. అనంతరం పౌర్ణమి సందర్భంగా శ్రీ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతనమైన శ్రీ బాల బ్రహ్మేశ్వర ఆలయంలో అయ్యప్ప ఆలయ నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరూ సహకరించాలని శ్రీశైల దక్షిణముఖ ద్వారంగా పేరుగాంచిన సిద్దవటం ఎంతో ప్రసిద్ధిగాంచిన గ్రామమని ప్రతి ఒక్కరూ ఆలయ అభివృద్ధి కొరకు తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి, ఆయన స్నేహితుడు ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - కమలాపురం : మండలం పరిధిలోని రామపురం మహాపుణ్యక్షేత్రంలో గురువారం మూడవరోజు అత్యంత వైభవంగా నిత్య కళ్యాణ దేవతామూర్తుల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఆలయ ప్రాంగణంలో ముగ్గురు దేవతామూర్తుల ప్రపంచంలో ఎక్కడా లేని రూపాలతో వెలిసి ఉన్న మహాలక్ష్మి సమేత మోక్షనారాయణ స్వామి వల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రమణ్య స్వామి శ్రీ సంజీవిని మౌలిక వీరాంజనేయ స్వామివార్లకు బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించడం జరిగింది. స్వామివార్లకు ఉదయం నుంచి ప్రధాన దేవతా మూర్తుల అభిషేకాలు మండపార్చన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి అభిషేకాలు పారాయణం నవగ్రహ హోమాలు తీర్థ ప్రసాదం వితరణ సాయంత్రం లలిత సహస్రనామం పారాయణం ఏకాదశి మమ్మయసూక్త హోమం నవగ్రహ హోమాలు రుద్ర హోమం మంత్రపుష్పం మంగళహారతి వేద స్వస్తి నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి పై మాడవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. రుద్రఅభిషేకం. నవగ్రహ నక్షత్ర. పరిహార దేవత హోమాలు. వేద స్వస్తి ఏకాంత సేవ రుద్రఅభిషేకం. నవగ్రహ నక్షత్ర. పరిహార దేవత హోమాలు. వేద స్వస్తి ఏకాంత సేవ తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. సాయంత్రం మోక్ష నారాయణస్వామి శేష వాహనంపై ఊరేగించారు శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వాహనంపై ఊరేగించారు.

ఓట్ల లెక్కింపు ప్రక్రియను..
సమర్ధవంతంగా నిర్వహించాలి

జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటి: ఓట్ల లెక్కింపు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఆర్వోలు, ఏఆర్వోలు, నోడల్ అధికారులు మరియు ఇతర సిబ్బందిని జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్ ఆదేశించారు. గురువారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ లోని స్పందన హాల్ నందు జూన్ 4 న రాయచోటి లోని ఓట్ల లెక్కింపు కేంద్రమైన సాయి ఇంజనీరింగ్ కళాశాల నందు.... ఓట్ల లెక్కింపు గదులలో చేయబోయే ఏర్పాట్లు, లెక్కింపు ప్రక్రియ, తయారు చేయబోయే వివిధ ఫారం లు, లెక్కింపు ప్రక్రియ ముగిసిన అనంతరం తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్ అధ్యక్షతన, రాయచోటి మదనపల్లి ఆర్డీవోలు రంగస్వామి, హరిప్రసాద్ లు... ఆర్వోలు, ఏఆర్వోలు, నోడల్ అధికారులు మరియు ఇతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో పోలింగ్ ప్రక్రియను అధికారులందరూ సమర్థవంతంగా నిర్వహించారని తెలిపారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ కూడా సమర్థవం తంగా నిర్వహించాల న్నారు. జూన్ 4వ తారీకు ఉదయం స్ట్రాంగ్ రూములను తెరవడం నుంచి ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత ఈవీఎంలను వేర్ హౌస్ కు తరలించేంతవరకు ప్రతి విషయంపై కూలంకషంగా అవగాహన ఉండాలన్నారు. అంతకుముందు రాయచోటి మరియు మదనపల్లి ఆర్డీవోలు, రంగస్వామి మరియు హరిప్రసాద్ లు ఆర్వోలు, ఏఆర్వోలు, నోడల్ అధికారులు మరియు ఇతర సిబ్బందికి... కండక్ట్ ఆఫ్ ఎలక్షన్ రూల్స్ 1961, మరియు భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలను పాటిస్తూ నిర్వహించాల్సిన పోస్టల్ బ్యాలెట్ ల లెక్కింపు, ఈవీఎం ఓట్ల లెక్కింపు,అంశాలపై శిక్షణనిచ్చారు.

సెక్షన్ 144 ను పక్కాగా అమలు చేస్తాం- ఎస్పీ కృష్ణారావు: ఓట్ల లెక్కింపు రోజు శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఓట్లు లెక్కింపు రోజున శాంతి భద్రతలపై జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ జిల్లా ఎస్పీ కృష్ణారావుతో కలిసి ఆర్వోలు, రాయచోటి, మదనపల్లి, రాజంపేట డిఎస్పీలు మరియు ఇతర పోలీసు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ.... జూన్ 4వ తారీఖున ఆర్వోలు మరియు డీఎస్పీలు సమన్వయం తో శాంతిభద్రతలను పరిరక్షించాలని, సెక్షన్ 144 ను

పటిష్టవంతంగా అమలు చేయా లని, ఎటువంటి సమస్య రానివ్వ కుండా చర్యలు తీసుకోవా లన్నా రు. జూన్ 6వ తారీకు వరకు సెక్షన్ 144 అమ లులో ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ.... ఓట్ల లెక్కింపు రోజున మూడంచల భద్రతతో కూడిన అవసరమైన బారికేడింగ, సెక్షన్ 144 అమలు తదితర అంశాలపై పూర్తి ప్రణాళికతో సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు. శాంతిభద్రతల విషయంలో ఎక్కడ ఏ చిన్న పొరపాటు లేకుండా చూసుకోవాలని డిఎస్పీ లను మరియు ఇతర పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణరావు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫలితాల కోసం నిరీక్షణ

రాయచోటిలో నువ్వా నేనా అంటున్న టీడీపీ, వైకాపా
అంచనాలపై తనమునకలైన అభ్యర్థులు- గెలుపుపై జోరుగా బెట్టింగులు



విశాలాంధ్ర-గాలివీడు: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఇంతటితో ఓటర్ల పని పూర్తయినా అభ్యర్థులకు మాత్రం కంటిమీద కునుకు లేకుండా పోతోంది.తుది ఫలితాలు రావాలంటే ఇంకా 20 రోజుల నిరీక్షణ తప్పదు.దేశవ్యాప్తంగా ఎన్నికలు పలు విడతల్లో జరుగుతుండటంతో అన్ని చోట్ల పూర్తయిన తరువాత జూన్ 4 న ఫలితాలు వెలువరించనున్నారు. రాయచోటి నియోజకవర్గంలో టీడీపీ వైకాపా మధ్య హోరాహోరీగా పోటీ నడిచింది.అభ్యర్థులు ఇరువురు తమ గెలుపుకోసం కుటుంబ సభ్యులను సైతం ప్రచార ఘట్టంలోకి దించి సామ,వేద,దండోపాయాలన్నీ ప్రయోగించి ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంలో సర్వశక్తులు వడ్డారని చెప్పవచ్చు. ఎన్నికల ప్రక్రియ ముగిసందే తడవుగా అభ్యర్థుల శిబిరాలకు గ్రామ, మండల నాయకులను పిలిపించుకుని గెలుపోటముల అంచనాలపై సమా లోచనలు చేస్తూ తనమునకలౌతున్నారు.గత ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన వైకాపా అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఈదఫా కూడా జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు, రాయచోటి"ని జిల్లాగా తీర్చిదిద్దడంలో తన అభివృద్ధి పథం వెరసి తన గెలుపు నల్లేరుమీద నడకే అని భావించారు. అయితే టీడీపీ అభ్యర్థిగా అధిష్టానం మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేరు ప్రకటించిన అనంతరం ఒక్కసారిగా వాతావరణం మారిపోయిం ది. పోలింగ్ కు ముందు వైకాపా అభ్యర్థికి భారీ మెజారిటీ వస్తుందని జోరుగా పందేరాలు కాసిన బెట్టింగ్ రాయుళ్లు పోలింగ్ తరవాత వైకాపా అభ్యర్థి మెజారిటీపై కాకుండా కేవలం గెలుపు మీద మాత్రమే బెట్టింగ్ లు కాయడం ఒకింత వైకాపా శిబిరాన్ని కలవరపాటుకు గురిచేస్తుండటం గమనార్హం. ఓవైపు జగనన్న సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రజల్లోకి పోవడంతో మహిళలు పెద్దఎత్తున ఓటింగ్ లో పాల్గొని వైకాపా కు పట్టం కట్టాబోతున్నారని ధీమా వ్యక్తం చేస్తుండగా,మరోవైపు మహిళా సంక్షేమం,సూపర్ సిక్స్ పథకాలతో మహిళలు పెద్దఎత్తున ఓటింగ్ లో పాల్గొని టీడీపీకి అధికారం కట్టబెట్టబోతున్నారని ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా రాయచోటిలో నాలుగు పర్యాయాలు శ్రీకాంత్ రెడ్డికి అవకాశం కల్పించిన నియోజకవర్గ ప్రజలు తనకు కూడా ఒక్క అవకాశం కల్పించాలంటూ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నిర్వహించిన ప్రచారంలో తన తండ్రి మండిపల్లి నాగిరెడ్డి,సోదరుడు నారాయణ రెడ్డిని ఆదరించినట్లుగానే తనకు ఒక్క అవకాశం ఇవ్వాలన్న అభ్యర్థనను స్వీకరించిన ప్రజలు తప్పక పట్టం కడతారని టీడీపీ వర్గీయులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.అంతేగాక రాయచోటి పట్టణంలో ముస్లిం మైనారిటీల రూపంలో వైకాపా వ్యతిరేక ఓటు టీడీపీ విజయానికి బాటలు వేస్తుందని ఆవర్గం వారు స్పష్టం చేస్తున్నారు.మరో కోణంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి చేరికతో వైకాపా బలం పెరిగిందన్న విశ్వాసం ఆవర్గం వారు వ్యక్తం చేస్తుండగా, సుగవాసి, గడికోట,మండిపల్లి కుటుంబాల కలయికతో తమ అభ్యర్థి విజయం ఖరారయ్యిందని టీడీపీ వర్గీయులు స్పష్టం చేస్తున్నారు. ఏది ఏమైనా ఈసారి ఎమ్మెల్యేగా గెలిచే అభ్యర్థి ఎవరైనా సరే గట్టి పోటీ మధ్య అతి స్వల్ప మెజారిటీతో బయట పడవచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు.

ఎమ్మెల్యే చింతలను కలిసిన ఆగామోదిన్

విశాలాంధ్ర-మదనపల్లి :ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని గురువారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి ఆగ మొహిద్దిన్ వాల్మీకిపురంలో చింతల రామచంద్రారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరిగిన ఎన్నికల పోలింగ్ శాతంపై చర్చించారు. పీలేరు నియోజకవర్గం పార్లమెంట్ శాసనసభ ఎన్నికలలో పై గ్రామస్థాయిలో పోలింగ్ వివరాలు కార్యకర్తలు నాయకులు స్పందించిన విధానాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కాబోయే పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అని చింతలకు అవనిదించారు ఈ కార్యక్రమంలో మొహమ్మద్దీన్ ఖదీర్ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు

పెద్దిరెడ్డి ప్యాకప్...ఆఫ్రికాకు వాహనాల తరలింపు

వైసీపీ ఓడిపోతుందనే సంకేతాలు అర్థమవుతోంది
సిఐఎస్ జవహర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి
మాచర్ల, పుంగనూరు, తాడిపత్రి ఘటనలపై నిష్పక్షపాత విచారణ
టిడిపి అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ డిమాండ్

విశాలాంధ్ర-మదనపల్లి : మాచర్ల, పుంగనూరు, తాడిపత్రి ఘటనలపై నిష్పక్షపాత విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలనిటిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం రాదని పెద్దిరెడ్డికి అర్థం అయిపోయిందని, ప్యాకప్ చెప్పి తన కంపెనీలకు చెందిన మొత్తం వాహనాలను ఆఫ్రికాకు తరలిస్తున్నాడని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ ఆరోపించారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలపై జరిగిన దాడులను అరికట్టడం విఫలం చెందిన సిఐఎస్ జవహర్ రెడ్డి ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మాచర్ల, తాడిపత్రి, పుంగనూరు తదితర ప్రాంతాలలో జరిగిన అల్లర్లపై విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వానికి కొమ్ము కాస్తున్న సిఐఎస్ జవహర్ రెడ్డి ఎన్నికల సమయంలో జరిగిన ఘటనలను బహిర్గతం చేయకుండా తొక్కి పెట్టడం జరిగిందని ఆరోపించారు. వెబ్ కెమెరాల ద్వారా మానిటరింగ్ చేశామని చెప్పిన సిఐఎస్ రెండు రోజుల తరువాత కూడా అల్లర్లకు సంబంధించిన వీడియోలు బహిరంగం చేయకపోవడన్ని తప్పు పట్టారు. ఎన్నికలు జరిగిన రోజు పుంగనూరు నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు ఏజెంట్లను కిడ్నాప్ చేయడం, పోలింగ్ బూతులలో ఏజెంట్లను భయభ్రాంతులను గురిచేయడం జరిగిందని ఆరోపించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి చెందిన పిఎల్ఆర్ కంపెనీ వాహనాలు అన్ని ఆఫ్రికాకు తరలించడం చిన్న, చిన్న కాంట్రాక్టర్లకు మంచి రోజులు వచ్చాయని అన్నారు. జిల్లాలో పెద్దిరెడ్డి చేసిన అరాచకాలు అన్ని, ఇన్ని కావు అన్నారు. గనులు, ఇసుక, మద్యం ఇలా అన్నింటా దోపిడీ చేసి ఎన్నికలలో భారీగా డబ్బు ఖర్చు పెట్టారని విమర్శలు గుప్పించారు. డబ్బుతో ఎన్నికలు చేయడం పెద్దిరెడ్డి అలవాటు చేశాడని, ప్రజలు దీనిని తిప్పికొట్టి ప్రజాస్వామ్యయుతంగా ఓటు వేశారని అన్నారు.

పంచాయతీ కార్యదర్శి పై ఎంపీడీవో, పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-రామసముద్రం :మండలంలోని కేసి పల్లి పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి పై మాలేనత్తం పంచాయతీ ఎర్రప శెట్టిపల్లి గ్రామానికి చెందిన రెడ్డప్ప రెడ్డి కుమారుడు వెంకటరెడ్డి గురువారం ఎంపీడీవో నారాయణస్వామికి రామసముద్రం ఎస్సై చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు ఈ సందర్భంగా బాధితుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి తన వద్ద గడచిన ఏడాది ఆగస్టు నెలలో 1,50,000 తన సొంత అవసరాల కోసం నగదు తీసుకున్నాడని తెలిపాడు అందుకు సూరిటీగా కేసి పల్లి పంచాయతీ చెక్కును ఇచ్చినట్లు తెలిపారు తాను పంచాయతీ చెక్కు ఇచ్చిన విషయం ఆలస్యంగా గుర్తించానని పేర్కొన్నాడు తనను పంచాయతీ చెక్కు ఇచ్చి మోసం చేశాడని ఎంపీడీవో ఎస్సైలకు ఇచ్చిన ఫిర్యాదులు తెలిపాడు ఒక పంచాయతీకి అధికారిగా ఉండి ప్రభుత్వానికి సంబంధించి పంచాయతీ చెక్కును షూరిటీగా ఇవ్వడం ఎంతవరకు సబవని ప్రశ్నించాడు ఎంపీడీవో ఎస్సై ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని తనలాంటి వారికి అన్యాయం జరగకుండా చూడాలని ఫిర్యాదులోపేర్కొన్నాడు

అధ్యాపకులకు విద్యార్ధులకు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల నందు అవార్డు ల కార్యక్రమాన్ని నిర్వహించి నారు. యెన్.పి.టి.ఈ.ఎల్ ఆన్లైన్ పరీక్షల నందు ప్రతిభ కనపరిచిన అధ్యాపకులకు మరియు విద్యార్థులకు నగదు బహుమతులు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. తమ కళాశాల లోని అధ్యాపకులు మరియు విద్యార్థులకు ఎంతో మంది ఆన్లైన్ పరీక్షలలో రాణిస్తున్నారని, మరింత ప్రోత్సాహం కొరకై ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము అని ఆయన అన్నారు. యెన్.పి.టి.ఈ.ఎల్ ఆన్లైన్ పరీక్షల నందు 395 మంది టాపర్ లు గా అధ్యాపకులకు మరియు విద్యార్థులకు రూ..3,94,000 అందజేసినట్లు ఆయన అన్నారు. తమ కళాశాల లోని అధ్యాపకుల కు మరియు విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించిన కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి కి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల కు కృతతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, అడ్వైసర్ డాక్టర్. తులసీరామ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం :తాటిపర్తి గంగాధర్

విశాలాంధ్ర-పీలేరు: ఈనెల 26 న రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంగళగిరిలోని ప్రముఖ కార్యాలయంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సమావేశం జరుగుతుందని ఉపాధ్యాయులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ సమావేశానికి పెద్ద ఎత్తున పాల్గొన్ని విజయవంతం చేయాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి గంగాధరం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు ఈ సమావేశంలో ముఖ్యంగా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు మూకల అప్పారావు మరణం తీరని లోటు అని ఆయనకు నివాళులు అర్పించడానికి ఈ సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశానికి ప్రముఖులు అందరు కూడా హాజరవుతారని కావున ప్రతి ఒక్కరూ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నాలని ఆయన పిలుపు ఇచ్చారు. ముఖ్యంగా ఉపాధ్యాయ సమస్యల మీద చర్చ జరుగుతుందని, అందులో గత పీఆర్సీ, బకాయిలు, సరెండర్, నూతన పీ ఆర్ సీ, ఒకటో తేదీనే జీతాలు, తతితర అంశాల మీద చర్చ, ప్రభుత్వంతో ఒత్తిడి తెచ్చాయినా సమస్యల పరిష్కారానికి ఈ సమావేశంలో అజెండా గా చేర్చి ఉపాధ్యాయులు ఉండేటువంటి సమస్యల పట్ల ప్రతి ఒక్కరు సమావేశంలో చర్చిస్తారని పరిష్కారం మార్గాలు కూడా కనుగొంటారని,అదేవిధంగా పిఆర్సి గురించి ఆ బదిలీలు గురించి అన్ని సమస్యలకు పరిష్కారం జరుగుతుందని అందుకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నాలని కోరారు.26 న చలో మంగళగిరి కార్యక్రమానికి విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు హాజరు కావాలని తాటిపర్తి గంగాధరం పిలుపు ఇచ్చారు.

వయోజన బీసీసీ వ్యాక్సిన్ కేంద్రాలను ఆస్మిక తనిఖీ

జిల్లా అడిషనల్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్. శైలజ

విశాలాంధ్ర -మదనపల్లి : గుర్రంకొండ మండల పరిధిలో వయోజన బీసీజీ టీకా కేంద్రాలను పరిశీలించారు ఇందులో వ్యాక్సిన్ వేయు వివరాలను మరియు వ్యాక్సిన్ వేసుకోబడిన ఎలిజిబిలిటీ లిస్టును పరిశీలించారు , మండలంలోని చెర్లోపల్లి, గుర్రంకొండ సచివాలయాలను, తరిగొండ రామాపురం, సచివాలయంలో తనిఖీ చేశారు. తరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి రికార్డును పరిశీలించి డాక్టర్ పలు సూచనలు చేశారు, ఇందులో ముఖ్యంగా హాస్పిటల్ నందు గర్భవతులు డెలివరీ అయ్యేట్లుగా చూసుకోవాలని గర్భవతుల లైన్ లిస్టు ని పలు రికార్డులను పరిశీలించి, ల్యాబ్ నందు పరీక్షల్ని మెరుగుపరుచుకోవాలని, లాబ్ టెక్నీషియన్ పనితీరు మార్చుకోవాలని సూచించారు. ఫీల్డ్ నందు ఏఎన్ఎం, ఆశ,ఎమ్మెల్ హెచ్ పి లు వ్యాక్సిన్ మీద అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.ఈనెల23వ తేదీ నుండి వాయల్పాడు యూనిట్ వ్యాప్తంగా వయోజనులకు బీసీజీ టీకాల కార్యక్రమం నిర్దేశించిన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో వేయడం జరిగిందని డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శైలజ తెలిపారు.టి.బి.(క్షయ)ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 23వతేదీ నుండి ప్రతి గురువారం 18 ఏళ్లు దాటిన వారిని గుర్తించి వారికి మరియు మధుమేహ వ్యాధిగ్రస్తులకి, ధూమపానం చేయువారికి, టీబి మందులు వాడి తగ్గిన వారికి, టిబి వ్యాధి కుటుంబ సభ్యులకి, 60 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరికి మరియు బాడి మాస్ ఇండెక్స్ 18 లోపు ఉన్నవారికి బీసీజీ టీకాను ఉచితంగా వేయనున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ ప్రతి గురువారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో ఉచిత టీకా వినియోగించుకొని టీబీ రహిత భారత దేశంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో గుర్రంకొండ తరిగొండ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ సులక్షణ, డాక్టర్ రవీందర్ నాయక్, డిస్టిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చెన్నారెడ్డి సీనియర్ సూపర్వైజర్ మురళి, శ్రీనివాసులు నాగిరెడ్డి, గుర్రంకొండ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సీతారామయ్యా, సూపర్వైజర్స్ నాగరాజు రమణ నాయక్ ఏఎన్ఎం లక్ష్మీదేవి,వాణి, గంగులమ్మ ఆశ కార్యకర్తలు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ జ్యోతి,చందన,లలిత, పాల్గొన్నారు.

తాళ్లపాకలో వైభవంగా శ్రీవారి కల్యాణం

విశాలాంధ్ర- కడప: శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 616వ జయంతి ఉత్సవాలు గురువారం అన్నమయ్య జిల్లా తాళ్ళపాకలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తాళ్లపాకలోని ధ్యానమందిరం వద్ద ఉదయం శ్రీవారి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. విశాఖ శారద పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్రస్వామిస్వామీజీ పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు వేద పండితులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కల్యాణవేదిక వద్దకు తీసుకొచ్చారు. శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుల్లో ఒకరైన శ్రీ వేణుగోపాల్ దీక్షితుల ఆధ్వర్యంలో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. పుణ్యాహవచనం, పవిత్రహోమం, కంకణధారణ, మాంగళ్యధారణ, మంగళాశాసనం ఘట్టాలతో శ్రీవారి కల్యాణం జరిగింది. చివరిగా నక్షత్రహారతి, మంగళహారతి కార్యక్రమంతో కల్యాణం ముగిసింది. భక్తులకు టీటీడీ మంచినీరు, మజ్జిగ, ప్రసాదాలు అందించింది. శ్రీవారి కల్యాణం అనంతరం పెద్దసంఖ్యలో భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్రస్వామిస్వామీజీ అనుగ్రహభాషణం చేస్తూ, భగవంతుని తత్వాన్ని తెలుసుకునేందుకు శరణాగతి తప్ప మరో మార్గం లేదని భక్తులకు అన్నమయ్య తెలియజేశారన్నారు. 600 సంవత్సరాలకు పూర్వమే శ్రీవారి తత్వాన్ని, భక్తి, ప్రపత్తి, శరణాగతిని సామాన్యులకు అర్థమయంయ్యేలా చెప్పారన్నారు. భగవంతునిపై పూర్తి విశ్వాసంతో నామసంకీర్తనం చేస్తే ముక్తి కలుగుతుందని అన్నమయ్య కీర్తనల ద్వారా అవగతమవుతుందని వివరించారు. అంతకుముందు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఉదయం 9 నుండి 10 గంటల వరకు సప్తగిరి సంకీర్తనా గోష్ఠిగానం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు తిరుపతికి చెందిన శ్రీ ఉదయభాస్కర్, శ్రీమతి హేమమాలిని సంగీత సభ, రాత్రి 7 గంటలకు తిరుపతికి చెందిన శ్రీ శ్రీనివాస్ బృందం హరికథ గానం చేయనున్నారు. రాజంపేట-కడప హైవేలో ఉన్న 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద శనివారం సాయంత్రం 6.30 గంటలకు శ్రీవారి ఊంజల్‌సేవ వైభవంగా జరుగనుంది. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు శ్రీ నారాయణస్వామి, శ్రీమతి నాగలక్ష్మి బృందం అన్నమయ్య కీర్తనలను ఆలపించనున్నారు. రాత్రి 7.30 గంటలకు తిరుపతికి చెందిన శ్రీమతి లక్ష్మీకుమారి బృందం హరికథ కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్ట్ సంచాలకులు డా. విభీషణ శర్మ, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

కమనీయం.. వరదరాజ స్వామి వారి కళ్యాణం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం వెలిదండ్ల పంచాయతీ పరిధిలో వెలసిన దేవరకోనలో మొలకల పౌర్ణమి సందర్భంగా గురువారం శ్రీదేవి భూదేవి సమేత వరదరాజ స్వామి వారి కళ్యాణం కమనీయంగా రమణీయంగా జరిగింది. ప్రతి ఏటా మొలకల పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి వారి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ఉదయం స్వామివారికి సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కన్నుల పండుగగా వరదరాజస్వామి వారి కళ్యాణం జరిగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహిళల కోలాటం అందరిని ఆకట్టుకుంది. ఏడాది పొడవునా ఆపదలు తొలగించాలని అలాగే ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వరదరాజ స్వామి వారిని భక్తులు వేడుకున్నారు.

అంబులెన్స్ డ్రైవర్లకు సిపిఆర్ అవగాహన శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-కడప : గురువారం కడపలోని అనస్థీషియాల జీ విభాగం, జి ఎం సి అండ్ జిజిహెచ్, కడపకు చెందిన 30 మంది అంబులెన్స్ డ్రైవర్లకు సీపీఆర్ అవగాహన శిక్షణా కార్య క్రమాన్ని విజయవంతం గా నిర్వహించింది. డాక్టర్ బివి వరసుబ్రహ్మణ్యం డాక్టర్ శేషం సోను, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డాక్టర్ రిజ్వాన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ శిక్షణ అందించారు. కార్యక్రమం అనంతరం అంబులెన్స్ డ్రైవర్లు ఈ శిక్షణతో కార్డియోపల్మోనరీ అరెస్ట్ బాధితుల ప్రాణాలు బహిరంగ ప్రదేశాల్లో ఎదురైతే వారి ప్రాణాలను కాపాడేందుకు తమ శాయశక్తులా ప్రయత్నిస్తామని ప్రతిజ్ఞ చేయడంతోపాటు ప్రభుత్వ వైద్య కళాశాలలో శిక్షణ పొందేలా ఇతర వ్యక్తులకు సందేశం అందజేస్తామని హామీ ఇచ్చారు. అవసరమైన సహాయాన్ని అందించినందుకు మా గౌరవనీయ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ మేడమ్ మరియు సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి అనస్థీషియాలజీ విభాగం వినమ్రంగా కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

ఇండియా కూటమిదే విజయం

విశాలాంధ్ర-వేంపల్లె: సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమిదే అంతిమ విజయమని ఆ పార్టీ కార్యదర్శి వేమా నాగరాజు ధీమా వ్యక్తంచేశారు. వేంపల్లెలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వచ్చే నెల 4వ తేదీన కాంగ్రెస్‌పార్టీకి అటు దేశంలోనూ ఇటు రాష్ట్రంలో అద్భుత ఫలితాలు రానున్నాయన్నారు. వైసీపీ, ఎన్డీయే కూటమి నేతలు విజయం అనేది కేవలం మేకపోతు గాంభీర్యమేనన్నారు. వాస్తవానికి కాంగ్రెస్‌కే ప్రజలు పట్టంకట్టనున్నారన్న విషయం వారికి తెలియదన్నారు. ఉమ్మడి కడప జిల్లాలో కూడా అధికా సీట్లు ఇండియా కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారన్నారు. ఈ క్రమంలో కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ షర్మిలారెడ్డి గెలుపును ఆపడం ఎవ్వరి తరంకాదన్నారు. కడప లోక్‌సభ స్థానాన్ని వచ్చే నెలలో తమ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు గిఫ్ట్ అందజేస్తామని వారు ఆశాభావం వ్యక్తంచేశారు.



విద్యా చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల యాజ మాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఐఎఫ్ఎస్ జిల్లా సహాయ శెట్టిపల్లి సాయికుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న వాటిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు జిల్లాలో నారాయణ భాష్యం కార్పొరేట్ మరియు ఇంటర్నేషనల్ విద్యాసంస్థలు విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి లక్షల రూపంలో ఫీజులు వసూలు చేస్తూ అడ్మిషన్లు చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో ఒకటి రెండు బ్రాంచ్లకు పర్మిషన్లు తెచ్చుకొని ఏడు ఎనిమిది బ్రాంచ్ లు నడుపుతున్నారని తెలియజేశారు.. ఒక తరగతికి పాఠశాల పేరుతో ముద్రిం చిన పుస్తకాలను 10 వేల నుంచి 14 వేల రూపాయల వరకు విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యు లు అమ్ముతున్నారని మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని ఆ నిబంధనలు ఉన్న ఆ నిబంధనలను కార్పొరేట్ విద్యాసంస్థలు తుంగలో యదేచ్ఛగా నడుపుతున్నారు మండిపడ్డారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు వసూలు చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా రకరకాల పేర్లు ఏర్పాటు చేసుకొని ఒక్కో గ్రూప్ కి ఒక్కొక్క ఫీజు చొప్పున విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపా యలు దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నా రు.. తక్షణమే జిల్లాలో ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థలను ఒక అధికారిని నియమించి విద్యాసంస్థల అన్ని సందర్శించి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న వాటిపైన అలాగే అనుమతులు లేకుండా నడుపు తున్న విద్యాసంస్థల పైన పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలను వేల రూపాయల లో వసూలు చేస్తున్న విద్యాసంస్థల పైన అనుమతులు లేకుండా ఇంటర్నేషనల్ బ్రాంచ్ ఏర్పాటుచేసుకొని నడుపుతున్న విద్యాసంస్థల పైన తక్షణమే చర్యలు తీసుకొని విద్యార్థుల తల్లితండ్రులను ఫీజుల దోపిడీ నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేశారు సైనిక్ నవోదయ లో విద్యార్థుల పేర్లు ఒకచోట చదివేది ఒకచోట రాయచోటి లో ఉన్న సైనిక్ నవోదయ కోచింగ్ సెంటర్లను సీజ్ చేయాలని కోరుతున్నాం లేని పక్షంలో ఐఎఫ్ఎస్ ఆధ్వర్యంలో విద్యా సంస్థల ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ నాయకుడు దొరబాబు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న వేతనాలు తక్షణం విడుదల చేయాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : రైతులను రసాయనాలు లేని ప్రకృతి విధానంలో వ్యవసాయం చేసేందుకు అవగా హన కల్పించే సిబ్బందికి 16 నెలల వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే చెల్లించి ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక హోచి మిన్ భవన్ యందు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే. లింగన్న సమక్షంలో విలేకరుల సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా బాదుల్లా మాట్లాడుతూ ఒక నెల వేతనాలు అందకపోతేనే అతలా కుతలమయ్యే చిరు ఉద్యో గుల పరిస్థితి పిల్లల చదువులకు, రోజువారి పాలు, కూరగా యలు, ఆసుపత్రి ఖర్చులకు అప్పులు చేసిన వారిని తలంచు కుంటూనే ఎలా ఉంటుందో అధికారులు అర్థం చేసుకొని తక్షణమే పెండింగ్ వేతనాలు ఇవ్వాల ని డిమాండ్ చేశారు. రసాయన ఎరువులు, పురుగుల మందులతో పంటలు పండించే రైతులకు గిట్టు బాటు ధర లేక నష్టపోతున్నారని ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ఆకర్షించేందుకు సిబ్బందిని నియమించారని గుర్తు చేశారు. ప్రతి నెల 5వ తేదిన క్రింది స్థాయి క్యాడర్ కు గౌరవ వేతనం 6000/- రూపాయలు చెల్లించే వారిని ఇటీవల జనవరిలో 7500/- పెంచి చెల్లించేటట్లు ప్రభుత్వ అధికారు లు ఉత్తర్వులు విడుదల చేసిన ఆచరణలో అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజరు, డివిజనల్ ఎన్ఎఫ్ఏ అధికారులు కిందిస్థాయి సిబ్బంది పై రిపోర్టులు ఇవ్వాలని రోజువారి అడుగుతున్నారే తప్ప వేతనాల గురించి అడుగుతే ఇదిగో ఆరు నెలలుగా వస్తున్నాయి అంటూ 16 నెలలుగా కాలం వెళ్లదీస్తున్నారని తెలిపారు.

ఆరోగ్య వరప్రదాయని ఈత పండ్లు



విశాలాంధ్ర-పులివెందుల: ఈత పండ్లను ఆరోగ్య వరప్రదాయని అని అంటారు. సహజ సిద్ధంగా లభించే వీటిని చూస్తే ప్రతి ఒక్కరికీ నోరూరి స్తాయి. కాస్త వగరు కాస్త తీపి ఉన్నా తినడానికి భలే రుచిగా ఉంటాయి. సమయము సందర్భము రావడంతో అవి మార్కెట్లో దర్శన మిస్తున్నాయి. నిజం చెప్పాలంటే మధ్య మర్యాద ప్రేమతో అనుకరింపులు ఆహ్లాదకరమైన వాతావరణం , కలుషితం లేని ప్రకృతి నుండి వచ్చే గాలి ఎలా ఉంటాయో,, ప్రకృతి ఒడిలో పండ్లు కూడా రంగా ఉంటాయి. వేసవికాలంలో వచ్చే ప్రకృతి ప్రసాదించిన ఈత పండ్లు ఒకటి. మందులు లేకుండానే సహజ సిద్ధంగా ప్రతి ఏటా ఇవి వేసవి లో కాపు కాస్తుంటాయి. ఎండాకాలంలో మాత్రమే లభిస్తాయి. ఈత పండ్లు తినడం వల్ల ఉపయోగాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు.ఈత పండ్లను ఎల్లో బెర్రీస్ అని కూడా పిలుస్తారు వీటిని చిన్నారులు మొదలుకొని పెద్దల వరకు తినవచ్చు. అంతేకాకుండా ఈత పండ్లలో ఉండే గ్లూకోస్, సుక్రోస్, ఫ్రక్టోస్ వంటి విటమిన్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిని ప్రతిరోజు ఉదయం పూట తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని డాక్టర్లు చెబుతున్నారు. ముఖ్యంగా క్యాన్సర్ రాకుండా చేస్తాయి. ఈత పండ్లలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. దీనివల్ల రక్త వృద్ధి జరుగుతుంది శరీరంలో రోగ నిరోధక శక్తి పెరగడానికి ఈత పండ్లు ఎంతో ఉపయోగపడతాయని డాక్టర్లు తెలిపా రు. సాధారణంగా ఈత చెట్లు వంకలు వాగులు తదితర ప్రాంతాల్లో దర్శనమి స్తాయి. ఈత చెట్ల నుండి కల్లును తీస్తారు. వీటిపై తెగులు కూడా వారి జీవనం సాగిస్తారు. ఈత కల్లు శరీరం చల్లబడేందుకు ఉపయోగ పడుతుంది. ఈత ఆకులు కూడా ఎంతో ఉపయోగాలను అందిస్తాయి. ఈతాకుల నుంచి చాపలు, మరిన్ని గృహోపకర వస్తువులను తయారు చేసేం దుకు ఎంతో ఉపయోగపడతాయి. ప్రస్తుతం వాతావరణం లో వచ్చిన మార్పుల నేపథ్యంలో చాలావరకు ఈత సంపద అంతరించిపోయింది. ఈత పండ్లను ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకొని వ్యాపారం సాగిస్తున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. వీటి ధర కూడా అందరికీ అందుబాటులోనే ఉంటుంది. ఎంతో ఉపయోగపడే ఈత పండ్లు కాస్త వగరు తీపి కలిసి ఉంటాయి. వీటి సంపద సాగు ద్వారా కూడా చేపట్టవచ్చని యువత యువసాయ అధికారులు చెబుతున్నారు. ఆ దిశగా అంతరించిన ఈత సంపదను మళ్లీ పునర్దర్శనమిచ్చేందుకు కృషి చేద్దాం.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్థానిక ప్రకాష్ నగర్ లో నివసిస్తున్న ఒక మహిళ కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగాలేక కనీసం రోజు గడవాలన్నా చాలా ఇబ్బంది పడుతున్నారని జే.బీ.వీ. ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితికి కాల్ రాగా, సంస్థ స్పందించి వారికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ మనం చిన్నప్పటి నుంచి ఈ స్థాయికి రావడానికి ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ ఎంతోమంది సహాయ సహకారాలు అందించి ఉంటారని అలాగే మన సహాయం కోసం ఎందరో ఎదురు చూస్తూ ఉంటారని వారికి మనం వీలైనంత సహాయం మనం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన స్రవంతి రెడ్డి, సాయి రాజు, సతీష్ రెడ్డి, శ్రీనివాసులు, అరుల్దాస్, శైలజ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ మరియు సంస్థ సభ్యులైన శ్రీను, వినయ్ పాల్గొన్నారు.

ప్రారంభమైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీలోని వల్లెరవారిపల్లెలో గ్రామంలో వెలిసి ఉండే స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి మూడు రోజులు బ్రహ్మోత్సవాలలో వల్లెరవారి పల్లెలో గ్రామ పెద్దలు ప్రజలు వారి ఆధ్వర్యంలో భాగంగా మొదటి రోజు తెల్లవారుజాము నుండి గణపతి పూజ, పుణ్యాహ వాచనం, గణపతి హోమం, రుద్ర హోమం, నవగ్రహ హోమం, లక్ష్మీ నరసింహస్వామి వారి మూల మంత్ర హోమం,మంగళ హారతి, వేద ఆశీర్వచనం, స్వామివారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు అక్కడికి విచ్చేసిన భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మూడు రోజులపాటు జరుగుతాయని తెలిపారు వచ్చిన భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. ఈరోజు సాయంకాలం చింతామణి, సత్య హరిచంద్ర, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ప్రజలందరూ పాల్గొని స్వామి వారి కృపకు కాగలరని కోరుతున్నారు.